మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition





శ్రీ సత్యసాయి జిల్లా కనగానపల్లి మండలం నరసంపల్లి పంచాయతీ లో 6, 8 వార్డు నెంబర్ల బూతులలో బ్యాలెట్ బాక్స్ లోకి ఇంకు పోసిన ఇద్దరు దుండగులు.. నిలిచిపోయిన పోలింగ్.

రాజ్యాంగ దినోత్సవాన..

రెడ్‌బుక్ టెర్రర్!

రాజ్యాంగ దినోత్సవాన రక్షణ కరువు

అహోబిలంలో పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ ఎమ్మెల్యే అఖిలప్రియ కాన్వాయ్‌లోని వాహనం ఓ మహిళపైకి ఎక్కించారు. ఆమెను బయటకు తీసేందుకు పోలీసులు సాయం చేయాల్సి వచ్చింది. ఎన్టీఆర్ జిల్లా శ్రీరాంపురంలో బూత్ దగ్గర ఏజెంట్‌గా కూర్చున్న వెల్ది రాంబాబు రక్తగాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. అన్నమయ్య జిల్లా రౌతుకుంటలో ఓటింగ్ వేళ తమ సర్పంచ్ అభ్యర్థి ఎక్కడున్నారో చెప్పాలంటూ గ్రామస్థులు సీఐని చుట్టుముట్టారు. రాజ్యాంగ దినోత్సవాన ఒక ఊరిలో మహిళ ప్రాణం కోసం, మరో ఊరిలో ఏజెంట్ రక్షణ కోసం, ఇంకో ఊరిలో అసలు అభ్యర్థి ఆచూకీ కోసం నిలదీయాల్సి వచ్చింది. తొలి విడతలో 3,240 గ్రామ పంచాయతీలతో పాటు నాలుగు నగరపాలక సంస్థలు, 19 మున్సిపాలిటీల్లో గురువారం పోలింగ్ జరిగింది. పల్నాడు జిల్లా జొన్నలగడ్డలో తమను బయటకు పంపి లోపల టీడీపీ ఏజెంట్లు రిగ్గింగ్ చేస్తున్నారంటూ మహిళలు ధర్నాకు దిగారు. గన్నవరం బాలుర హైస్కూల్ దగ్గర రిగ్గింగ్ చేస్తున్నారంటూ వైయస్సార్‌సీపీ నాయకులు ఆందోళనకు దిగారు. రేణిగుంటలో జనసేన ఏజెంట్లను బయటకు పంపి టీడీపీకి వెసులుబాటు కల్పిస్తున్నారంటూ ఆ పార్టీ నేత వినుత కోట పోలీసులను నిలదీశారు. ప్రసన్నాయనపల్లిలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మహానందరెడ్డి అధికారులను నిలదీశారు. సిబ్బంది సంతకాలు చేస్తుండగా బయటకు వెళ్లిన బ్యాలెట్ పత్రాలను రద్దు చేస్తారా? అని మండిపడ్డారు.



నంద్యాల జిల్లా కానాల గ్రామంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ప్రలోభాలకు గురి చేస్తున్న మున్సిపల్ చైర్మన్.. పట్టించుకోని పోలీసు అధికారులు